క్లుప్తంగా

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ పంపిణీ



నకరికల్లు: పింఛన్‌కోసం మూడుచక్రాల వాహనంపై వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై గుంటూరులో చికిత్సపొందుతున్న దివ్యాంగ పింఛన్ దారుడు దగ్గుల రవికి చల్లగుండ్ల వలంటీర్ బలుసుపాటి శివనాగరాజు గుంటూరులోని వైద్యశాలకు వెళ్లి పింఛన్ అందజేశాడు. మండలంలోని చల్లగుండ్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు దగ్గుల రవి గుంటూరులోని దుకాణంలో చిన్నచిన్నపనులు చేసుకుంటూ ఉపాధి పొందుతుంటాడు. ఈనెల 1వతేదీన పింఛన్ కోసం మూడుచక్రాల బండిపై గుంటూరు నుంచి చల్లగుండ్లకు వస్తూ పేరేచర్ల వద్ద బస్సుఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. బుధవారం స్పృహలోకి వచ్చాడన్న విషయం తెలుసుకున్న వలంటీర్ బి.శివనాగరాజు గుంటూరులో దివ్యాంగుడు దగ్గుల రవి చికిత్సపొందుతున్న వైద్యశాలకు వెళ్లి పింఛన్ అందజేశాడు. వలంటీర్ల కర్తవ్యనిర్వహణ పట్ల పంచాయతీ కార్యదర్శి కొమ్మవరపు అప్పారావు, గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

వినుకొండ(నూజెండ్ల) : నూజెండ్ల మండలంలోని ఐనవోలు, పాతజడ్డవారిపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో జిలానీబాషా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీల మస్టర్స్‌ను, పని ప్రదేశాల్లో నీడ వసతిని పరిశీలించి కూలీలకు వేసవి కాలంలో అందుతున్న వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాతజడ్డవారిపాలెంలో సర్పంచ్ సుబ్బారావు ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను కూలీలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీవో కట్టా నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి

వినుకొండ (నూజెండ్ల): రైతు భరోసా, పీఎం కిసాన్ లబ్ధి పొందేందుకు అర్హత గల రైతులు రైతు భరోసా కేంద్రాల్లో మే నెల చివరి లోపు ఈ-కేవైసీ చేయించుకోవాలని ఏడీఏ బి.రవిబాబు తెలిపారు. వినుకొండ మండలంలో 1130 మంది రైతులు, శావల్యాపురం మండలంలో 1321, బొల్లాపల్లిలో 2149, ఈపూరు మండలంలో 1759 , నూజెండ్ల మండలంలో 1439 మంది రైతులు తమ ఆధార్‌తో ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. అలాగే రైతులు తమ ఆధార్, బ్యాంక్ అకౌంట్‌ను అనుసంధానం చేయించుకోవాలని సూచించారు. వినుకొండలో 104 మంది రైతులు, నూజెండ్లలో 125, శావల్యాపురంలో 109, బొల్లాపల్లిలో 184, ఈపూరులో 119 మంది రైతులు బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్‌ను అనుసంధానం చేసుకోలేదని తెలిపారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

శావల్యాపురం: మండలంలోని పోట్లూరు గ్రామంలో బీసీ కాలనీలో బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ, పంచాయతీ వారి సారథ్యంలో రూ.4లక్షల నిధులతో తాగునీటి సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ పోపూరి జ్యోతి బుధవారం తెలిపారు. కొంకెరువాగు సమీపంలో 500 మీటర్ల మొర కాలనీలోకి పైపు లైను ఏర్పాటు చేసి తదుపరి విద్యుత్ మోటార్ల ద్వారా తాగునీరు కాలనీవాసులకు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా బీసీ కాలనీలో 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ షెడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశామన్నారు. నెల రోజుల వ్యవధిలో పనులు పూర్తి అవుతాయన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వంగళ్ళ అంజయ్య, తమ్మిశెట్టి అంకారావు, అబ్బూరి రామారావు, అయ్యన్న,పోపూరి చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

గొరిజవోలులో పునఃప్రతిష్ట మహోత్సవం



నాదెండ్ల: మండలంలోని గొరిజవోలు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో సుమారు రూ.90 లక్షల వ్యయంతో పలు ఆలయాలను జీర్ణోద్ధరణ పనులు గావించి గురువారం ఉదయం పునఃప్రతిష్టా మహోత్సవాలు నిర్వహించనున్నారు. కార్యక్రమాల నిర్వహణకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. వరసిద్ధి ఆలయ పునఃప్రతిష్ట, ఎదురుగా నందీశ్వరుడు, జీవధ్వజస్తంభం, విమాన గోపుర కలశ ప్రతిష్ట, సీతాలాంబ (బొడ్డురాయి), నాలుగుదిక్కుల గవిడి రాళ్లు, శ్రీ పోలేరమ్మ అమ్మవారు, పోతురాజు, శ్రీ అంకమ్మతల్లి (గ్రామ దేవత) ఆలయాల పునఃప్రతిష్ట కార్యక్రమాలను గురువారం ఉదయం 7.19 గంటలకు ప్రారంభం కానున్నాయి. పండితులు శ్రీమాన్ పర్చూరి మాధవాచార్య, బ్రహ్మశ్రీ కౌశిక్ వెంకట రమణ స్వామి బృందం ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు. రెండు రోజులుగా ప్రత్యేక చలువ పందిళ్లలో శాంతిహోమాలు నిర్వహిస్తున్నారు. ప్రతిష్ట అనంతరం అన్నదానం చేయనున్నారు. ఆలయాలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు.

ప్రతి ఉద్యోగి జవాబుదారీతనంతో పని చేయాలి

- సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి
- నాల్గవ సచివాలయంలో ఇరువురికి మెమోలు జారీ
- పట్టణంలోని 1,4వ సచివాలయాలు ఆకస్మిక తనిఖీ



సచివాలయ ఉద్యోగులను ప్రశ్నిస్తున్న కమిషనర్ షమ్మి

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయాల్లో పని చేసే ప్రతి ఉద్యోగి జవాబుదారి తనంతో పని చేయాలని సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి అన్నారు. పట్టణంలోని 1వ, 4వ సచివాలయాలను బుధవారం ఆయన ఆకస్మి కంగా తనిఖీ చేపట్టారు. 4 వ సచివాలయంలో పని చేసే ఇరువురు ఉద్యోగులు బయో మెట్రిక్ వేసి, మూమెంట్ రిజిస్టర్‌లో ఏ పని మీద బయటికి వెళ్ళారో లేక పోవడంతో ఇరువురు ఉద్యోగులకు మెమోలు జారీ చేశారు. పీఎంఏజేవీ కింద ఈ-కేవైసీని వలంటీర్లు, సిబ్బంది ద్వారా వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎస్‌డీజీ సర్వే కింద 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు ఆధార్ అప్‌డేట్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో వచ్చే సమస్యలపై వలంటీర్, సెక్రటరీ, సంబంధిత అడ్మిన్ వెళ్లి సమస్యను సత్వరమే పరిష్కరించి, వారి దగ్గర ఎండార్స్‌మెంట్‌లో సంతకం తీసుకుని సమస్యను పరిష్కరించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్లోజ్ చేయాలన్నారు. అంతే కాకుండా సమస్య పరిష్కారం కాకుండా వాటిని క్లోజ్ చేసినట్‌లెత్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. మరలా రీ ఓపెన్ కాకుండా వాటిని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల కోసం ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు సచివాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు అందరూ సమయ పాలన పాటించాలని, సచివాలయంలో అందించే సేవలకు ప్రభుత్వం నిర్ణయించిన రుసుంలు మాత్రమే వసూలు చేయాలన్నారు. ప్రజల కోసం ధరల పట్టిక అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. పుర ప్రజలకు ప్రతి సేవ అందేలా చూడాలని, ఏ ఒక్కరి దగ్గర కూడ అధిక డబ్బులు వసూలు చేయరాదన్నారు. ప్రతి ఒక్కరితో మర్యాద పూర్వకంగా మాట్లాడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు ఉన్నారు.

కళారూపాలతోనే ప్రజా చైతన్యం



ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారులను సత్కరిస్తున్న నిర్వాహకులు

అమరావతి: సమాజంలో చెడును ఎత్తిచూపే కళ ప్రజా చైతన్యం కోసం అనే నినాదంతో పనిచేస్తున్న ప్రజానాట్య మండలి కళాకారులను ప్రతి ఒక్కరూ ఆదిరించాలని ప్రజా నాట్యమండలి పల్నాడు జిల్లా కార్యదర్శి భైరాపట్నం రామకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక బస్టాండు సెంటర్‌లో ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో సోమవారం నుంచి జరుగుతున్న 13వ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ప్రజా నాట్యమండలి పెదకూరపాడు నియోజవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్యలనే ఇతివృత్తాలుగా తీసుకుని ప్రజల ఆలోచింపచేసే విధంగా నాటిక ప్రదర్శనలు, అలాగే పౌరాణిక నాటక ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈసందర్భంగా పలువురు కళాకారులను సత్కరించారు. అనంతర మహారథి కర్ణ, రామాంజనేయయుద్ధం నాలకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో మండల పరిధిగ్రామాల సీపీఐ కార్యకర్తలు, ప్రజానాట్య మండలి సభ్యులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సాయం



బాజీకి ఆర్థిక సాయం అందజేస్తున్న సర్దార్

సత్తెనపల్లి: పట్టణంలోని 25వ వార్డులో గత కొన్ని రోజుల నుంచి బాజీ, ఆయన తల్లి జహీరా ఇరువురు అనారోగ్యంతో బాధపడుతున్న దృష్ట్యా ఒంగోలుకు చెందిన సూర్య చారిటబుల్ ట్రస్టు సెక్రెటరీ సర్దార్ చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. గత నెలలో రూ. 30 వేలు ఆర్థిక సాయం అందించిన సర్దార్ మంగళవారం మరో రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్దార్ మాట్లాడుతూ ప్రతి నెల ఆ కుటుంబానికి రూ. 5 వేలు అందిస్తానని ప్రకటించారు. తనకు చేతనైన సహాయ సహకారాలు తన మిత్రులు ద్వారా చేస్తానన్నారు. సత్తెనపల్లిలో బాజీ, ఆయన తల్లి జహీరాలకు సహాయం అందించేందుకు తనకు సలహాలు, సూచనలు ఇచ్చిన మైనార్టీ నాయకులు నాగూర్ అల్లా బక్షు, సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు షేక్ జానీ, మరి కొంతమంది మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ జానీ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడే వారి కుటుంబాన్ని ఆదుకునేలా ప్రోత్స హించిన తన సోదరుడు నాగూర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఒంగోలు కి చెందిన మిత్రులు సర్దార్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వ హించారని, అలాంటి వ్యక్తి సత్తెనపల్లి పట్టణానికి వచ్చి రూ.50 వేలు అందజేసి ప్రతి నెల ఆ కుటుంబానికి రూ. 5 వేలు అందిస్తాననడం చాలా సంతోషమైన విషయమన్నారు. ఇలాంటి సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్న సర్దార్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ నాయకులు పెద్దింటి నాగేశ్వరరావు, టైలర్ ఖాజావలి తదితరులు ఉన్నారు.

పంటల సాగులో రైతులు సూచనలు పాటించాలి

ఇన్‌చార్జ్ ఏడీఏ శ్రీధర్‌రెడ్డి



రైతులకు సూచనలు ఇస్తున్న ఇన్‌చార్జ్ ఏడీఏ శ్రీధర్‌రెడ్డి

సత్తెనపల్లి: గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు, రాబోయే రోజుల్లో కూడా వర్షం పడవచ్చునని వాతావరణ శాఖ సూచనల మేరకు దాళ్వా సీజన్‌లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్న రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సత్తెనపల్లి ఇన్‌చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.శ్రీధర్ రెడ్డి చెప్పారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడి లో బుధవారం ధాన్యాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ శాస్త్రవేత్తల సలహాలు, సూజనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రస్తుతం వరి, మిరప, మొక్కజొన్న, జొన్న పంటలు కోత దశలో ఉన్నాయన్నారు. దరి పైరు ప్రస్తుతం కొత్త దశలో ఉందని, గింజ రంగు మారకుండా ఉండుటకు కార్బండిజం, మ్యాంకోజెబ్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలన్నారు. పైరు పడిపోయిన లేదా కోసి పనుల మీద ఉండి నీరు నిలిచినచో గింజ మొలకెత్తకుండా ఉండుటకు నీరు తీసివేసి ఐదు శాతం ఉప్పు ద్రావణం (50 గ్రాముల కళ్ళు ఉప్పు, లీటర్ నీటి కి) పిచికారీ చేయాలన్నారు. మొక్కజొన్న కోత దశలో ఉన్న పంట కొన్ని ప్రాంతాల్లో నేలకు వాలిందని, వర్షాలు ఆగిన వెంటనే కూలీలతో పంటను కోయించి కండెలు ఆరబెట్టుకోవాలన్నారు. మొక్కజొన్న కండెలకు పొరలు ఉండటం వలన సాధారణంగా గింజ మొలకెత్తదని, ఒకవేళ కండలు బాగా నాని గింజలు మొలకెత్తినట్లయితే ఐదు శాతం (50 గ్రాముల కళ్ళు ఉప్పు లీటర్ నీటికి కలిపి) ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలన్నారు. తడిసిన కండెలు బూజు రాకుండా ఉండుటకు కాపర్ ఆక్సి క్లోరైడ్ మూడు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. మిరప పంట మూడవ కోత చివరి దశలో ఉందని, కొన్నిచోట్ల కోసిన మిరపకాయలను రైతులు కళ్లాలలో ఆరబెడుతున్నారని, ఆరిన కాయలను ఒక చోటకు చేర్చి శిల్పాలిన్ పట్టలతో కపాలన్నారు. వర్షాలు వెలిసిన తర్వాత పొలంలో ఉన్న కాయలను కోసి శిల్పాలిన్ పట్టలు లేదా సిమెంట్ గచ్చు పై ఆరబెట్టుకోవాలన్నారు. ఆయనతో పాటు రైతులు, సిబ్బంది ఉన్నారు.

తిరునాళ్లను జయప్రదంచేయండి

వినుకొండ టౌన్: రూరల్ పరిధిలోని విఠంరాజుపల్లి గ్రామ శివారు ప్రాంతం వీరపనేని నగర్‌లో అభయాంజనేయ స్వామి తిరునాళ్ల ఈ నెల 5న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పల్లపు పున్నయ్య దంపతులు బుధవారం తెలియచేశారు. వేకువ జాము నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో తిరునాళ్ల ప్రారంభమౌతాయని వారు వెల్లడించారు.

సాయిబాబా వార్షిక బ్రహ్మోత్సవం



స్వామివారి భజన కార్యక్రమాలలో భజన బృందాలు

అచ్చంపేట: స్థానిక శ్రీషిర్డిసాయిబాబా, పర్తిసాయి, విఘ్నేశ్వర, తద్త్రాత్రేయ, గాయిత్రి, పంచముఖ వీరాంజనేయస్వామి వార్ల దేవాలయాల 19వ ప్రతిష్ట వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వేకువ జాము నుంచే పూజా కార్యక్రమాలు ప్రారంభమైనాయి. కాగడ హారతి, దివ్య దర్శనము, ప్రత్యేక పూజలతో పాటు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా విభాగము, శ్రీషిరిడిసాయిబాబా భక్త సమాజము, వానుమాన్‌ఛాలీసా వాయిద్య బృందాలచే భజన కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం 12గంటల నుంచి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 5వేలకు పైగా భక్తులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పిల్లలకు చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలు నేర్పాలి

నంబూరు వసంతకుమారి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకురాలు నంబూరు వసంతకుమారి

అమరావతి: చదువుతో పాటు పిల్లలకు నేడు సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకురాలు నంబూరు వసంతకుమారి అన్నారు. బుధవారం స్థానిక వాసకి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన బాలవికాసకేంద్రం పాఠశాలల వార్షికోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి సమరసత ఫౌండేషన్ ప్రతినిధి సురేష్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వసంతకుమారి మాట్లాడుతూ టీటీడీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో బాలవికాస కేంద్రం ద్వారా సాంప్రదాయ విద్యను గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పలు ప్రాంతాల నుంచి బాలవికాస కేంద్రం విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎర్రబాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

ఎర్రబాలెం(క్రోసూరు): క్రోసూరులోని ఎర్రబాలెం గ్రామంలో గురువారం సాయంత్రం నుంచి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి దర్శి వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడుతారని, జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా, ఇంకా అందాల్సిన వారు ఉన్నారా తదితర విషయాలు అడిగి తెలుసుకుంటారని తెలిపారు. కావున పార్టీప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు కార్యకర్తలు తప్పక పాల్గొన్నాలని కోరారు.

నాడు-నేడు పనులను పరిశీలించిన ఎంఈఓ

నార్నెపాడు(ముప్పాళ్ళ): మండలంలోని నార్నెపాడు గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఎంఈఓ ఒంగోలురాజు బుధవారం పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బిల్లులకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ ఉన్నారు.

గణపవరం నూతన సర్పంచ్‌గా బొలమాల నాగమల్లేశ్వరరావు

రాజుపాలెం: మండలంలోని గణపవరం గ్రామానికి నూతన సర్పంచ్‌గా బొలమాల నాగమల్లేశ్వరరావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో గ్రామ పెద్దల సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఇప్పటి వరకు సర్పంచ్‌గా పనిచేసిన గన్నుపల్లి వెంకటరమణ ఆరోగ్య రీత్యా సెలవు పెట్టారు. అప్పటిలో గన్నుపల్లి వెంకట రమణ రెండేళ్లు, బొలమాల నాగమల్లేశ్వరరావు మూడేళ్లు సర్పంచ్‌లుగా కొనసాగే విధంగా ఒప్పందం కుదిర్చారు. దీంతో ఉప సర్పంచ్‌గా ఉన్న బొలమాల నాగమల్లేశ్వరరావుకు సర్పంచ్‌గా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ పంచాయతీ కార్యదర్శి ఎస్ మహంకాళమ్మ ప్రమాణ స్వీకారం చేయించారు. నేటి నుంచి పూరి బాధ్యతలు సర్పంచ్‌గా నాగమల్లేశ్వరరావు వ్యవహరిస్తారని పీఎస్ తెలిపారు. కార్యక్రమంలో సత్తెనపల్లి, రాజుపాలెం ఏఎంసీ చైర్మన్‌లు పెండెం బాబూరావు, కొండ్రెడ్డి పరమేష్, వైఎస్సార్ సీపీ నాయకులు మర్రి వెంకట్రామిరెడ్డి, మర్రి జైభారత్‌రెడ్డి, పశ్యావుల కోటేశ్వరరావు, తోట లక్ష్మీనారాయణ, రాయపాటి పురుషోత్తం, విజయ భాస్కరరెడ్డి, మాజీ ఎంపీపీ వేల్పుల వెంకటేశ్వర్లు, బండికల్లు శ్రీను, సర్పంచ్‌లు , ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నాణ్యత లోపించకుండా చర్యలు


ఏఓ దేవదాసు



వరిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ ఏఓ దేవదాసు

నకరికల్లు: అకాలవర్షానికి తడసిన ధాన్యపుగింజ రంగుమారకుండా కర్బండిజం, మంకోజబ్ లీటరు నీటికి రెండుగ్రాముల చొప్పున కలిపి సాయంత్రం వేళల్లో పిచికారీ చేయాలని మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు సూచించారు. మండలంలోని చల్లగుండ్ల, దేచవరం గ్రామాల్లో అకాలవర్షానికి తడసిన పంటలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలంలో నీరు నిలిచిఉంటే గింజ మొలకెత్తకుండా చిన్నకాలువల ద్వారా వర్షం నీటిని వెంటనే బయటకు తొలగించాలన్నారు. 50 గ్రాముల కల్లు ఉప్పును లీటరు నీటికి కలిపి తడచిన ఓదెలపై పిచికారీ చేయాలన్నారు. నూర్పిడిచేసిన పంటను ఎత్తైన ప్రదేశాల్లో రాసిగా పోసి చుట్టూ చిన్న కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. నూర్పిడిత ర్వాత ధాన్యం తడిస్తే 100 కేజీల వడ్లకు ఒకకేజీ ఉప్పు, నాలుగుకేజీల ఊకను లేదా ఎండుగడ్డిని చిన్నముక్కలుగా కోసి ధాన్యంలో కలిపి ఆరబెట్టలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.దిలీప్‌కుమార్, కె.రవిబాబు, దేచవరం ఉపసర్పంచ్ భవనం రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సేంద్రియ సేద్యం లాభదాయకం



లేమల్లెలో రైతులకు 32రకాల విత్తనాల కిట్లను పంపిణీ చేస్తున్న సిబ్బంది

అమరావతి: మండల పరిధిలోని లేమల్లె గ్రామ సచివాలంవద్ద బుధవారం ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు నిర్వహించిన సమావేశంలో రైతు సాధికారసంస్థ రీజినల్ కోఆర్డినేటర్ వెంకటరావు, జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి, డీఆర్‌సి ఏడీఏ శివకుమారిలు పాల్గొని రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి మాట్లాడుతూ రానున్న రోజుల్లో సేంద్రియ వ్యవసాయం వల్ల ఆరోగ్యంతో పాటు ఆదాయం కూడా వస్తుందన్నారు. పురుగుమందులు, రసాయన అవశేషాలు లేని కూరగాయాలు, పండ్లు, పంటలకు మార్కెట్‌లో మంచిగిరాకీ ఉండడంతో లాభాలు పొందవచ్చునన్నారు. ఈసందర్భంగా 32 రకాల విత్తనాలు, పప్పు నూనె, పచ్చిరొట్ట, సుగంధద్రవ్యాల విత్తనాలతో కూడిన 150 కిట్లలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ అహ్మద్, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు ఉగ్గం యలమంద, ప్రకృతి వ్యవసాయక్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిలో రోగికి పింఛన్ అందజేత



ముప్పాళ్ళ: అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో మంచంపై ఉన్న రోగికి వైఎస్సార్ ఆసరా పింఛన్ సాయాన్ని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ బుధవారం అందించారు. ముప్పాళ్ళకు చెందిన పానాల మాణిక్యమ్మ అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై నరసరావుపేట లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెకు వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారురాలు కావడంతో ప్రభుత్వం అందించే పింఛన్ సాయాన్ని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ యోగేశ్వరరావు ఆసుపత్రికి వెళ్లి మంచం పై ఉన్న మాణిక్యమ్మకు అందించారు. ఈ సందర్భంగా మాణిక్యమ్మ కుటుంబీకులు సంతోషంతో కృతజ్ఞతలు తెలియజేశారు.

రేపటి నుంచి ఉచిత కరాటే శిక్షణ శిబిరం

నరసరావుపేట ఈస్ట్: రోటారాక్ట్ క్లబ్ ఆఫ్ నరసరావుపేట ఫీనిక్స్ ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు రోటారాక్ట్ క్లబ్ అధ్యక్షుడు దమ్మాటి అశోక్‌కుమార్ బుధవారం తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కరెంట్ ఆఫీస్ రోడ్డులోని శ్రీరామకృష్ణ ఓరియంటల్ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఎన్.ఐ.ఎస్ జూడో, కరాటే కోచ్ శిరీష ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇప్పిస్తున్నట్టు వివరించారు. వివరాలకు 8179408337, 9959911804 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఘనంగా ఏఐవైఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం

నరసరావుపేట ఈస్ట్: అరండల్‌పేటలోని సీపీఐ కార్యాలయం వద్ద బుధవారం ఏఐవైఎఫ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏఐవైఎఫ్ కార్యదర్శి గుండాల హర్ష పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు యు.రాజు, మణికంత, మాజీ కార్యదర్శులు వైదన వెంకట్, షేక్.చినజాన్‌సైద పాల్గొన్నారు.